



# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం , 07-10-2023 | సంపుటి : 06 | సంచిక : 36 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# ఢిల్లీలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనపై సదస్సు

## సీఎం జగన్ ఏమన్నారంటే..

ఢిల్లీ: ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సులో సీఎం జగన్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గడిచిన నాలుగు దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాద సమస్యపై పోరాడుతోంది. ఈ ప్రాంతాల్లో జాతీయ విధానం, కార్యాచరణ ప్రణాళిక ప్రకారం.. తీసుకున్న చర్యలు, అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రజల హక్కుల పరిరక్షణ వంటి బహుముఖ విధానం–సానుకూల ఫలితాలను అందించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ మద్దతుతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటోంది. మా ప్రభుత్వం అనుసరించిన వ్యూహాల వల్ల రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద హింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. మొదట్లో ఆంధ్రప్రదేశ్‌లోని 5 జిల్లాల్లో విస్తరించిన మావోయిస్టు కార్యకలాపాలు ఇప్పుడు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ప్రభుత్వం తీసుకున్న చురుకైన చర్యల కారణంగా... మావోయిస్టు తీవ్రవాదబలం 2019 నుంచి 2023 నాటికి 150 నుంచి 50 కి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన సరిహద్దులను ఒడిశా, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్‌లతో పంచుకుంటుంది. పొరుగు రాష్ట్రాలతో పటిష్టమైన సమన్వయం ఉంది. నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ టాస్క్‌ఫోర్స్‌లు ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. వామపక్ష తీవ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడానికి మాకున్న సమాచారాలను ఈ ఉ



మ్మడి టాస్క్‌ఫోర్స్ ద్వారా పరస్పరం పంచుకుంటూ... సమిష్టిగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నాం. స్థిరమైన అభివృద్ధి మరియు సామాజిక, ఆర్థిక పురోగతి మాత్రమే తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కీలక పరిష్కారాలు అని నేను ధృఢంగా విశ్వసిస్తున్నాను. పేదరికం, అవిద్య, అందుబాటులో లేని వైద్యం మరియు సమాజాన్ని పీడిస్తున్న పరిమితమైన ఉపాధి అవకాశాలే తీవ్రవాదానికి అత్యంత అనుకూల అంశాలు. సమ ర్ధవంతమైన విధానాలను రూపొందించి, వాటిని అమలు చేయడం ద్వారా మాత్రమే దీన్ని రూపుమా పగలం. ఆపరేషన్ పరివ ర్తనలో భాగంగా 2020–21 నుంచి ఆంధ్రప్రదేశ్ పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశారు. 224 కేసులు నమోదు చేసి, 141 మంది నిందితులను అరెస్టు చేశారు. దాదాపు 3.24 లక్షల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని తగులబెట్టారు. నిరంతరాయంగా చేస్తున్న ఈ ఆపరేషన్ వల్ల.. 2022లో గంజాయి సాగు 1500 ఎకరాలకు తగ్గిందని, ప్రస్తుత సంవత్సరం అంటే 2023లో అది కేవలం 45 ఎకరాలకు మాత్రమే పరిమితమైందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గంజాయి సాగు చేసే గిరిజనుల ఆలోచనా విధా నంలో మార్పు తీసుకురా వడానికి జిల్లా యంత్రాం గం, పోలీసులు గంజాయి సాగు చేపడుతున్న గిరిజనులతో సంప్రదిం చి.. వారికి ప్రత్యామ్నాయ పంటలైన కాఫీ, నిమ్మ, జీడి మామిడి, నారింజ, కొబ్బ రి, చింతపండు, సిల్వర్ ఓక్ తో పాటు రాజ్మా, కంది పప్పు, వేసుశెనగ వంటి పం టలసాగును ప్రోత్స హిస్తూ వారికి జీవనోపాధి కల్పి స్తోంది. తద్వారా వారిని గం జాయి సాగు నుంచి మరల్చే ప్రయత్నం చేస్తోంది. ఆర్ఓఎఫ్ఆర్.. అటవీ జారీచేశాం. వారి భూములను సాగు చేసుకునేందుకు మద్ధతుగా, పెట్టుబడి ఖర్చు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతు భరోసాగా రూ.13,500 ఆర్థిక సహాయం అందజేస్తోంది.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

– కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు.





కర్నూలు అక్టోబర్ 06 విభారె న్యూస్. పత్తికొండ నియోజకవర్గ సమితి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సృజన కి అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్క గృహాలు నిర్మించాలని జిల్లాలో ఆయా పాఠశాల చదువుతున్న విలేకరుల పిల్లలకు 100% రాయితీ కల్పించాలని ప్రవేటు కార్పొరేట్ హాస్పిటల్లో విలేకరులకు రాయితీ కల్పించాలని పత్తికొండ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు యం. సాల్ రంగడు ఆధ్వర్యంలో వినత పత్రం అందజేయడం జరిగింది.

# తప్పులు బయటపెట్టినందుకే చంద్రబాబు అరెస్టు : లోకేశ్



రాజమహేంద్రవరం: అవినీతిని ప్రశ్నించినందుకే తెదేపా అధినేత చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయి రాజమహేంద్రవరం జైల్లో ఉన్న చంద్రబాబును కుటుంబ సభ్యులు భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి లోకేశ్ ములాఖత్ అయ్యారు. అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ.. " పోలవరంపై మాట్లాడితే చంద్రబాబును రిమాండ్‌కు పంపారు. ప్రభుత్వ తప్పులు బయటపెట్టి.. ప్రజల తరఫున పోరాడితే దొంగ కేసు పెట్టారు. 28 రోజులుగా రిమాండ్‌లో పెట్టారు. స్కిల్ కేసులో తొలుత రూ.3 వేల కోట్ల అవినీతి అని చెప్పారు. అనంతరం రూ.300 కోట్లు అని ఆరోపించారు. కక్ష సాధింపుతోనే చంద్రబాబును రిమాండ్‌కు పంపారు. వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌కు పంపారు." అని అన్నారు. న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ, తమ వైపే ఉంటుందని లోకేశ్ అన్నారు. " చంద్రబాబు ఏనాడూ తప్పు చేయరు. రిమాండ్‌లో ఉంచినా ఆయన అధైర్య పడలేదు. పోరాటం ఆపవద్దు.. శాంతియుతంగా పోరాడాలని మాతో చెప్పారు. న్యాయం గెలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. న్యాయపోరాటం కొనసాగిస్తాం. శనివారం రాత్రి 7 గంటలకు కొవ్వొత్తులు, మొబైల్ ఫ్లాష్‌లైట్లతో సంఘీభావం తెలపాలి. మా కుటుంబం మొత్తాన్ని వైకాపా ప్రభుత్వం రోడ్డుపైకి తెచ్చింది. మేము నమ్ముకున్న సిద్ధాంతాల కోసం పోరాడుతాం." అని లోకేశ్ తెలిపారు.

# నిప్పుకు చెదలు పట్టదు అన్నది ఎంత నిజమో..

## బాబు తప్పు చేయడు అన్నది అంతే నిజం....

విభారే న్యూస్ డోన్ ప్రతి నిధి:- అక్టోబర్ 6 శుక్రవారం డోన్ పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్‌కి నిరసనగా బాబుతో"మేముసైతం" అంటూ డోన్ లో 24వ రోజు నడోన్‌మండలం,కొచ్చె రువు గ్రామ టిడిపి నాయ కులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. డోన్ మండలం టిడిపి అధ్యక్షులుసలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీకార్యదర్శివలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గ టిడిపియువనాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎటువంటి తప్పు చేయలేదు. నిప్పుకు చెదలు పట్టదు అన్నది ఎంత నిజమో బాబు తప్పు చేయడు అన్నది అంతే నిజం అన్నారు. కడిగిన ముత్యంలా, మచ్చలేని



చంద్రుడిలా మన నాయకుడు బయటికి వస్తాడు అన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య అడోద్దని భరోసా ఇచ్చారు. దీక్ష లో కూర్చున్నా వారు:సీనియర్ టిడిపి నాయకులు నాగన్న, మండల టిడిపి బీసీ కమిటీ అధ్యక్షులు రామాంజినేయులు, మధుసూదన్ రెడ్డి, వేంకటేశ్వర్లు, వెంకటస్వామి, మహేశ్వరెడ్డి, కృష్ణమూర్తి, గోవిందు, రాజు, వేంకటేష్, రసూల్, పెద్ద రామచంద్రుడు, వేంకటేష్, సురేష్, సంజీవరాయుడు ,విజేయుడు, జయరాముడు, చిన్న బొజ్జి, శ్రీనివాసులు, రాజు, రామాంజినేయులు, వేంకటేశ్వర్లు, రాజు, మౌలాలి, కాటనాగన్న, రంగడు, శ్రీనివాసులు, కిష్టన్న, జయరాముడు శ్రీరాములు, నాగేశ్వరావు, సుబ్బారాయుడు, శ్రీరామ కృష్ణ, వేంకటేశ్వర్లు, శివరామకృష్ణ, గుండాల రామాంజినేయులు, సంఘీభావం తెలిపిన వారు:డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, గోవిందరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు

# అబద్దాల ముఖ్యమంత్రిని ఇంటికి పంపండి

- –టిడిపి రాయలసీమ ఇన్చార్జి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర
- –చంద్రబాబుకు లోకేష్ బాబు వస్తున్న ఆదరణ ఓర్వలేకనే అక్రమ కేసులు
- –టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు
- –మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం, అక్టోబర్,6,( విభారే న్యూస్):గత ఎన్నికల్లో అన్ని అబద్ధాలు చెప్పి అధికారం పొందిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపండని తెలుగుదేశం పార్టీ రాయలసీమ ఇంచార్జి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. వారు మంత్రాలయంలో చంద్రబాబుకు మద్దతుగా మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి పాలకుర్తి తిక్క రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి సంఘీభావం తెలియజేస్తూ వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటె చంద్రబాబు ఏమి తప్పు చేశాడో నిరూపించాలని నువ్వు గెలిచిన నాలుగు నెలలకే స్కిల్ డెవలప్మెంట్ లో నెంబర్ వన్ అని అవార్డు తీసుకుంది నీకు గుర్తు లేదా అని బీద రవిచంద్ర గారు అన్నారు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సోమిశెట్టి మాట్లాడుతూ జగన్ ఎన్ని డ్రామాలు ఆడిన ఇక గెలవడు అని రాష్ట్రంలో ప్రజలు గమనిస్తూ ఉన్నారని వారు అన్నారు మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ఆణిముత్యంలా బయటికి వస్తాడు ప్రపంచంలోనే అన్ని దేశాలలో చంద్రబాబుకు మద్దతు ఉందని ఒక్క ఉద్యోగం ఇవ్వని జగన్ కుఏం తెలుసు చంద్రబాబు గురించి అని యువతకు ఉద్యోగాలు ఉపాధి కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని వారు అన్నారు ఈరోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వీరశైవ లింగాయితి, రెడ్డి కులస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో బసవన్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సభ స్థలం నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఉన్న శివుని విగ్రహం కు , పరమేశ్వరి విగ్రహంకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని వారు సోదరులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం సీనియర్ నాయకులు అన్ని గ్రామాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైకాపా పాలనకు చరమగీతం పాడాలి: పవన్

మంగళగిరి: రాష్ట్రాన్ని నడిపించే ఐఏఎస్ అధికారులకు 20వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఐఏఎస్‌లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఏపీప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. " వేతనాలు రాక ఒప్పంద ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. కన్సాలిడేటెడ్ ఫండ్ ద్వారా ఐఏఎస్‌లకు జీతాలు వస్తాయి. ఐఏఎస్‌ల జీతాలు మళ్లించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే. రాజ్యాంగ ఉల్లంఘన వైకాపా నేతలకు సహజ గుణంగా మారింది. అసమర్థ ప్రభుత్వ పాలనతో సమస్యలు లేవనెత్తితే దాడులు చేస్తున్నారు. సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి జవాబుదారీతనం లేదు. కేసులు వాయిదా వేయించుకోవడానికి సీఎం జగన్, ఎంపీలు దిల్లీకి వెళ్తున్నారా? వైకాపా అరాచకాలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది." అని పవన్ కల్యాణ్ అన్నారు. కొల్లేరు నీటి సమస్య చాలా బాధ కలిగించిందని పవన్‌కల్యాణ్ తెలిపారు. కైకలూరు, ఉండవల్లి, ముదినేపల్లిలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కొల్లేరు సరస్సులో 17వేల టన్నుల వ్యర్థాలు చేరుతున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాంటూరు పరిస్థితిమారుతోందని, కొల్లేరు సరస్సుకు సంబంధించి చాలా ఆక్రమణలు ఉన్నాయని పవన్ తెలిపారు. పొత్తులపై ఎవరికీ చెప్పాల్సిన పని లేదని, నేరుగా ప్రజలకే చెబుతామని అన్నారు.

# సంపాదకీయం

శనివారం , 07-10-2023

## కులాల తుట్టెను కదిపిన నితీష్

బీహార్ రాష్ట్ర కులగణన వివరాలను విడుదల చేస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కుల రాజకీయాలకు బూస్టర్ డోస్ ఇచ్చారు. కుల గణనను ప్రకటించిన మొదటి రాష్ట్రంగా బీహార్ అవతరించింది. బీహార్‌లో ఒక్కో కులానికి ఉన్న సంఖ్యా బలం ఇప్పుడు తెలిసిపోయింది. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులు సైతం తెలిశాయి. అందుబాటులోకి వచ్చిన గణాంకాల ఆధారంగా కులాల సంఖ్యాబలంపై తులనాత్మక విశ్లేషణ చేయవచ్చు. తద్వారా రాజకీయాల్లో వారిని పావులుగా మార్చుకోవచ్చు. తద్వారా కుల గణన అధికార బీజేపీ హిందుత్వ రాజకీయాలను దెబ్బతీసే అవకాశం ఉంది. అంతిమంగా ప్రస్తుత భారత రాజకీయాల మొత్తం సరళిని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.కులాలవారిగా హిందూ సమాజాన్ని విభజించగల్గితే చాలు.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని దెబ్బకొట్టొచ్చని భావిస్తున్నాయి. తాజాగా బిహార్ రాష్ట్రంలో విడుదల చేసిన కులాలవారీ జనాభా గణాంకాలే ఈ క్రమంలో తొలి అడుగుగా చెప్పుకోవచ్చు. నితీశ్ ప్రయోగించిన ఈ అస్త్రాన్ని కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు కలసికట్టుగా ప్రయోగిస్తే బ్రహ్మాస్త్రంగా మారి బీజేపీని దెబ్బతీసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే విపక్ష కూటమి దాన్ని బ్రహ్మాస్త్రంగా మార్చుతుందా లేక చతికిలపడుతుందా అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న.బీజేపీని ఓడించడమే లక్ష్యంగా విపక్షాలన్నింటినీ సమావేశపరిచి అజెండా తయారుచేయడంలో సఫలమైన బిహార్ సీఎం నితీశ్ కుమార్, కుల గణన చేపట్టి మరోసారి మిగతా పార్టీలకు దిశానిర్దేశం చేశారు. గత నెలలో విపక్ష కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టాలన్న డిమాండ్‌కు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఆ తర్వాత జరిగిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా చదివిన 'ఠాకూర్ కా కువాన్' కవిత అగ్రవర్ణ రాజ్‌పుత్‌లలో ఆగ్రహానికి దారితీసింది. ఇప్పుడు బీహార్‌లో కుల గణన ప్రకటనతో ఓబీసీ రాజకీయాలు ఊపందుకున్నాయి. ఆ ఊపును కొనసాగించాల్సిన బాధ్యత కాంగ్రెస్, దాని మిత్రపక్షాలపై ఉంది. అయితే రాహుల్ గాంధీ ట్రాక్ రికార్డ్ గమనిస్తే.. రాజకీయంగా ఉపయోగపడే అనేకాంశాలను ఆయన విడిచిపెట్టిన సందర్భాలున్నాయి. ఈసారి కూడా అలా చేసే అవకాశం లేకపోలేదని కొందరు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ మధ్య కులగణన కోసం గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన చేపడతామంటూ ప్రకటిస్తున్నారు. 'జిస్కీ జిత్నీ అబాదీ ఉస్కా ఉత్నీ హిస్సేదారి' అంటూ జనాభా దామాషా ప్రకారం అన్నివర్గాలకు రాజకీయాల్లో, రాజ్యాధికారంలో వాటా దక్కాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ప్రజల్లోకి వెళ్తే కచ్చితంగా గేమ్ ఛేంజర్‌గా మారే అవకాశం ఉంది.అధికారంలో ఉన్నప్పుడు కుల గణన నిర్వహించడంలో విఫలమైనందుకు ఇటీవల రాహుల్ గాంధీ చేసినట్లుగా కాంగ్రెస్ క్షమాపణలు చెప్పడం వల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. ఈ విషయంలో కాంగ్రెస్ నిజాయితీగా పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయాలి. 2019లో ఆ పార్టీ దాదాపు 186 పార్లమెంటరీ స్థానాల్లో బీజేపీతో ప్రత్యక్షంగా తలపడింది. వాటిలో కేవలం 15 మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ మరోసారి విఫలమైతే విపక్ష కూటమి సాధించేదేమీ ఉండదు.మరోవైపు విపక్ష కూటమి ముఖ్యమంత్రులు కూడా నితీశ్ కుమార్ మార్గాన్ని అనుసరించాలి. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వంటి ముఖ్యమంత్రులు కుల జనాభా గణన విషయంలో ఇతర మిత్రులతో ఏకీభవించడం లేదు. కానీ ప్రకటించడం వల్ల వచ్చే నష్టం లేదు అన్నది మిగతా భాగస్వామ్యపక్షాల సూచన. ఈ పార్టీలు ఇప్పటికే జాతీయస్థాయిలో కుల గణనకు అంగీకరించినప్పుటు.. రాష్ట్ర స్థాయిలో ప్రకటిస్తే వచ్చే నష్టం ఏమీ లేదు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఒక అడుగు ముందుకేస్తే విపక్ష కూటమి మొత్తంగా ఓబీసీలను ఆకట్టుకోవడంలో దోహదపడుతుంది.మహిళా రిజర్వేషన్ల బిల్లును పాస్ చేసి తద్వారా మహిళా ఓట్లకు గాలం వేయాలని చూస్తున్న బీజేపీ.. ఆ బిల్లును తక్షణం అమల్లోకి తీసుకురాకపోవడం వల్ల కొంత విమర్శల్ని ఎదుర్కోక తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో విపక్ష కూటమి ఓబీసీ మహిళలకు టికెట్ల పంపిణీలో ప్రాధాన్యతనిస్తే? బీజేపీ మహిళా బిల్లు అస్త్రానికి చెక్ పెట్టొచ్చు. ఇప్పటికే ఉన్న ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు సీట్లతో పాటు ఓబీసీ మహిళలకు కనీసం 20 శాతం వాటా దక్కేలా చూడగలిగితే సరిపోతుంది. కూటమిలో పార్టీల స్వభావం, సిద్ధాంతం ఒకటి కానప్పటికీ.. 120 స్థానాలు కల్గిన ఉత్తర్ ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని సమాజ్‌వాదీ, జనతాదళ్(యునైటెడ్), రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ)లు మహిళలకు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యతనిస్తే బీజేపీని ఇరకాటంలో పడేయవచ్చు విపక్ష కూటమి ఓబీసీల వెంట ఉందని చెప్పడం కోసం పాట్నాలోని ప్రసిద్ధ గాంధీ మైదాన్ లేదా లక్నోలోని హజ్రత్ మహల్ పార్క్‌లో 'ఓబీసీ' సభలు నిర్వహించాలి. దేశంలో ఎన్నడూ జరగనటువంటి అతిపెద్ద ర్యాలీగా చెప్పుకోవాలి. ఇంత పెద్ద దేశంలో ఓట్ల శాతానికి గండి కొట్టాలంటే ఇలాంటి భారీ ప్రయత్నాలు కూడా అవసరమవుతాయి. సోషల్ మీడియాలో ఎంత చేసినా సరే.. ఎన్నికల్లో గెలుపొందాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న వ్యక్తులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. గతంలో లక్నో, పాట్నా, ఢిల్లీలో జరిగిన బహిరంగ సభలు దేశంలో అనేక ఉద్యమాలకు నాంది పలికాయి. ఇలాంటి ఉద్యమాల్లో ఓబీసీలను నిమగ్నం చేయడం ద్వారా విపక్ష కూటమి ప్రయోజనం పొందగల్గుతుంది.కులగణన చేపట్టినంత మాత్రాన ఆయా కులాల్లో అకస్మాత్తుగా వచ్చే మార్పేమీ ఉండదు. కాకపోతే ఆయా కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రణాళికలు, పథకాలు రూపొందించేందుకు ఈ డేటా ఉపయోగపడుతుంది. అదే ఇప్పుడు రాజకీయాల్లో ముడి సరుకుగా మారుతుంది. కులగణన అగ్రవర్ణాలకు, ఓబీసీలకు మధ్య అంతరాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. కుల గణన గణాంకాలు ఏయే కులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందో తెలియజేస్తాయి. సంఖ్యాబలం ఎక్కువగా ఉన్న కులాలేంటో తెలుస్తుంది. సంఖ్యాబలం ఉన్నప్పటికీ అణగారిన కులాలు, రాజకీయాల్లో తగిన ప్రాతనిథ్యం లేని కులాలు తమకు సముచిత వాటా కోసం, సంక్షేమం కోసం నినదించే అవకాశం ఉంటుంది.

# మచ్చలేని నాయకుడు రాహుల్ గాంధీ

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు -ఎం సుధాకర్ బాబు.**



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 విభారె న్యూస్. కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మచ్చలేని నాయకుడని ఆగర్భ శ్రీమంతులైన నెహ్రూ కుటుంబం నుంచి వచ్చాడని నిడారంబర జీవితం గడుపుతున్నాడని పేదలతో మమేకమై జీవిస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు తెలియజేశారు.ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ అత్యంత అభ్యంతర కరమైన పోస్టర్‌లో రాహుల్ గాంధీ గారిని రావణుడిగా చిత్రీకరించినందుకు బిజెపికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయుచున్నామని రాహుల్ గాంధీ గారిని ఫ్లెక్సీ ఫోటోలో రావణాసురుడిగా చూపించడం అతి పెద్ద దుర్మార్గమని, అవమానకరమని ఆ రావణాసుని లక్షణాలన్నీ మోడీలో ఉన్నాయి తప్ప రాహుల్ గాంధీలో లేవని ఏనాడు ఆయన మీలాగా ప్రవర్తించలేదని దేశంలో మానభంగాలు జరిగినా మాట్లాడరు, మణిపూర్ లో మహిళలపై మానభంగాలు చేసి క్రూరంగా చంపినా మీరు మాట్లాడలేదని మోడీకి పదవిపై ఉన్న శ్రద్ధ మహిళల రక్షణపై లేదని మోడీ రాక్షస గుణగణాలు కలిగిన రావణాసుర లాంటి వాడివని, రాహుల్ గాంధీ శ్రీరామచంద్రుని లక్షణాలు కలిగిన వారని ఆయన అందరిని సమానంగా చూడాలి అంటాడని ధర్మం నాలుగు పాదాలపై నడవాలి అని అంటారు. దళితుల ఇంటికి వెళ్లి వాళ్ళ ఇంటిలో వాళ్ళ భోజనము చేసి అక్కడే నిద్రపోతారని రాత్రనక ఒక లారీలో ప్రయాణం చేసి లారీ డ్రైవర్ల సాధక బాధకాలు తెలుసుకున్నారని, దాబాకు వెళ్లి వాళ్ళతోపాటు భోజనం చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని చాయ్ వాలానంటూ కట్టుకథలు చెప్పి ప్రధాని అయ్యావని దేశాన్ని మోసం చేశావని ప్రధాని అయిన తర్వాత నీ శక్తి యుక్తులన్నీ ఆదాని అంబానీలకు ఇచ్చి ఆదాని అంబానీ వాళ్ళు ఇచ్చిన డబ్బులు తీసుకొని నీ పార్టీ నడుపుతున్నావని వాళ్ళు లేకపోతే నీ పార్టీనే లేదని కాంగ్రెస్ ప్రజల పార్టీ అని మీ పార్టీ మాదిరి కాదని మోడీ ఇలాంటి పనులు మీ మనుషుల చేత ఇంకోసారి చేయకుండా చూడాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని కాంగ్రెస్ పార్టీ నుంచి హెచ్చరిస్తున్నామని తెలియజేశారు.ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు ప్లకార్డులతో పార్టీ కార్యాలయం ముందు మోడీ, బిజెపి పాలన నశించాలి అని మోడీకి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్ బజారన్న, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, డాక్టర్ సెల్ అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి, డిసిసి కార్యదర్శులు లజారస్, ఎజాస్, ఎన్ ఏస్ యు ఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం శివానంద్ వశి బాషా, కొత్తపేట ఎండి మున్న, జోసెఫ్ నోయల్ఐఎన్టియుసి నాయకులు జేమ్స్ మహేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు ఎల్లమ్మ మద్దమ్మ అయ్యమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## బూత్ ఇంచార్జిలతో సమావేశం..




విభారే న్యూస్ డోన ప్రతినిధి:- అక్టోబర్ 6 డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు గారి అధ్యక్షతన "ఓటర్ వెరిఫికేషన్" విషయంపై నిర్వహించిన డోన్ పట్టణ బూత్ ఇంచార్జులు సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షు లు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో వా రు మాట్లాడుతూ ఎవరి బూతు పరిధిలో వారు డబల్ ఎం ట్రీ ఓట్లు, ప్రాంతం మారి వెళ్లిపో యిన వారి ఓట్లు, మరణించిన వారి ఓట్లు సవర ణకు సూచించాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణం లోని తెలుగుదేశంపార్టీ బూత్ ఇంచా ర్జులు మరియుముఖ్యనాయకులుపాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యంపై దృష్టి సాధిస్తున్న జగనన్న





గోనెగండ్ల :-విభారే న్యూస్ అక్టోబర్ 06తేదీన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజహళ్లి సచివాలయం 11390578 గ్రామం పరిధిలోని గ్రామంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి హజరైన ఎమ్మార్వో, ఎంపీడీవో,జెసిఎస్ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి గారు, ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బున్న వాళ్లకి పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవాళ్లు కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి కుటుంబ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు అధికారులు డాక్టర్లు ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చుకుంటూ వాళ్ళ ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని పరిష్కారం దిశగా నడుస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని ఆయన అన్నారు. ప్రతి పథకం ప్రజల సంక్షేమం కొరకే చేస్తున్నారని అన్నారు.బి ఈ కార్యక్రమంలో మహేశ్వర రెడ్డి యాసీన్ భాష, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారధులు, గ్రామ సర్పంచ్,గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ వాహనాలు వేలం.....



ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 6 విభారె న్యూస్:-అక్రమ మద్యం రవాణా కేసులో పట్టుబడ్డ వాహనాలను శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద పోలీసులు వేలం వేశారు. 2020- 21 సంవత్సరాలలో ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో అక్రమ మద్యం రవాణా చేస్తున్న 55 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ సీతారామయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ వాహనాలను వేలం వేయగా అందులో 46 వాహనాలకు మాత్రమే బిడ్డర్లు వేలం పాడగా, రూ 4,90,990/-లు వచ్చిందని, ఆ సొమ్మును ప్రభుత్వానికి బ్యాంక్ చలానా ద్వారా పంపడం జరిగిందన్నారు. మిగిలిన వాహనాలను పై అధికారుల అనుమతితో వేలం వేస్తామని డిఎస్పీ తెలిపారు.



## మఠంలో అయోధ్య రామ మందిరం నమూనా



శ్రీ మఠంలో అయోధ్య శ్రీ రామ మందిరం నమూనా..

మంత్రాలయం, అక్టోబర్ ,6 (విభారే. న్యూస్) : ధర్మకోల్ తో తయారు చేసిన అయోధ్య శ్రీ రామందిరం నమూనా భక్తులకు కనువిందు పరిచింది. శుక్రవారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఏర్పాటు చేసిన ధర్మకోల్ తో తయారు చేసిన అయోధ్య శ్రీ రామ మందిరంను, కర్నాటక రాష్ట్రం, తుమ్కూర్ కు చెందిన భక్తుడు చక్కని అలంకారణతో రూపుదిద్దాడు. ధర్మకోల్ తో తయారు చేసిన అయోధ్య శ్రీ రామ మందిర నమూనాన్ని విద్యుత్ హంగులతో తీర్చిదిద్దారు.శ్రీ రామ మందిరంను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. అయోధ్య శ్రీ రామందిరాన్ని తయారు చేసిన భకడు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆ భక్తునకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## పట్టణ ప్రజలు సహకరించాలి...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 6 డోన్ పట్టణంలో 7-10-23 శనివారం వాటర్ వర్క్ సబ్ స్టేషన్ లోని 11 కెవి హైవే ఫీడర్ కింద లైన్ వర్క్ జరుగుతున్నందున కంబాలపాడు హైవే, టీచర్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, శ్రీనివాస నగర్, తారకరానగర్, వైయస్సార్ నగర్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు ఉండదని ఏఈ నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ప్రజలు సహకరించాలని వారు కోరారు .

### బ్రమరాంభ స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినది

ప్రకాశం జిల్లా కంభం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నందు జెడ్పీటీసి కొత్తపల్లి.జ్యోతి శ్రీను, సర్పంచ్ పల్నాటి.బోడయ్య , వైస్ సర్పంచ్ సయ్యద్. ఖాసిం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.బ్రహ్మయ్య, ఎంపీటీసీ లు షేక్ రఫీ,ఆనంద్ ప్రదీప్ ,కో.ఆప్షన్ మెంబర్ సయ్యద్.సలీం, జెసిఎస్ కన్వీనర్ షేక్.డిష్ మున్నా, వైసీపీ మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఔ. చెన్నారెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్. హుస్సేన్ బాషా,మాజీ ఎంపీటీసీ షేక్.జాకీర్ హుస్సేన్,వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వార్డ్ మెంబర్లు, ఎంపీడీవోఎస్. ప్రసాద్ బాబు,తహశీల్దార్, ఈ ఓ ఆర్ డి బి.విజయలక్ష్మి , డాక్టర్లు, కావ్య, షేక్.పర్వీన్,స్పెషలిస్ట్ డాక్టర్లు విజయచంద్ర శేఖర్ , (ఆర్థోపెడిక్),పద్మావతీ బాయి(గైనకాలజిస్ట్), సుకుమార్ (నీజూబిష్ట్రజీశ్రీఎతిఇ ),పాల్గొన్నారు.సచివాలయం 2,3,4 కార్యదర్శులు షేక్. ఖాదర్ వలి, కె.వెంకటేశ్వర రెడ్డి,ఇంచార్జి కార్యదర్శి అవంతి, ఎం ఆర్ సి ఎస్ బి ఎన్ , సచివాలయు సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,హెల్త్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమం నందు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయడమైనది

## కోటి పది లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాయి

**వైవి సుబ్బారెడ్డి**




విశాఖపట్నం,విశాఖలో వార్డుల సమీక్ష సమావేశం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విజయనగరం, అనకాపల్లి, విశాఖ పట్నం రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సమీక్ష ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ను చంద్రబాబు నాయుడు లూటీ చేశారని వైవి సుబ్బారెడ్డి ఆరోపించారు. చంద్రబాబుపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు లేవని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చా రు.విశాఖలో నియోజ కవర్గాల వారీగా వైసీపీ గృహ సారథు లు వాలంటీర్లు ఇతర నాయకులతో సమావే శాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి నవబర్ 20 వరకు జరుగుతుంది. ప్రజలు ప్రయో జనం పొందిన పథకాలు గూర్చి వివరించాలి అని పిలుపునిచ్చారు. సుమారు కోటి పది లక్షల కుటుంబాలకు పథకాలు అందాయని అన్నారు.

## విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం అన్యాయం

**సీతారాం ఏచూరి**

విశాఖపట్నంవిశాఖ ఉక్కు అప్పులను నష్టాలుగా చూపించి కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం అన్యాయం అంటూ సీతారాం ఏచూరి మండిపడ్డారు.వ్యవస్థను మొత్తం పెట్టుబడిదారుల చేతుల్లోకి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడు తోంది అని ఆయన విమర్శలు గుప్పిం చారు.సిపిఎం ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రధాన అర్చ్ వద్ద జరిగే ఉక్కు రక్షణ బహిరంగ సభకు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.రైతు ఉద్యమం తరహాలో విశా ఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాలపై వెనక్కి తగ్గడం ఖాయం.. స్టీల్ ప్లాంట్ ను కాపా డుకోవాలంటే మోడీని అధికారా నికి దూరం చేయాలిసిందే.. నిరుద్యోగం, నిత్యావసరా ల ధరలు పెరుగుతూ ఉంటే కేంద్రం మాత్రం తప్పుడు ప్రచా రాలు చేసుకుంటోంది అని సీతారం ఏచూరి అన్నారు.విశాఖ ఉ క్కు అప్పు లను నష్టాలుగా చూపిం చి కేంద్ర ప్రభు త్వం అమ్మకానికి పెట్టడం అన్యాయం అంటూ సీతారాం ఏచూరి మండిప డ్డారు.వ్యవస్థను మొత్తం పెట్టుబడి దారుల చేతుల్లోకి ప్రధాని నరేంద్ర మో డీ ప్రభుత్వం పెడుతోంది అని ఆయన విమర్శలు గుప్పించారు. ప్రచారాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మోడీ..రైతుల రుణమాఫీకి మాత్రం ముందుకు రాడు అని సీతారం ఏచూరి అన్నారు.2024లో ప్రజా స్వామ్యం, రాజ్యాంగం కాపాడుకోవడానికి యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇండియా కూటమి తరఫున విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యతను మార్క్సిస్ట్ పార్టీ తీసుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు.



# నందమూరి ఫ్యామిలీలో చీలిక...

విజయవాడ, అక్టోబరు 6, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలెప్మెంట్ స్కామ్ కేసులో అరెస్టయి జైలుకెళ్లారు. ఆయన జైలుకెళ్లి దాదాపు ఇరవై ఏడు రోజులు కావస్తుంది. టీడీపీ సానుభూతిపరులందరూ స్పందిస్తున్నారు. చివరకు జనసేన అధినేత పవన్ కల్యాణ? ఆయనను కలిసేందుకు విజయవాడకు వచ్చేందుకు ప్రయత్నించి పోలీసులు అనుమతించకపోవడంతో చివరకు రాజమండ్రి జైలుకెళ్లి ములాఖత్ అయి వచ్చారు. చంద్రబాబు భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి రాజమండ్రిలోనే ఇరవై ఐదు రోజుల నుంచి ఉన్నారు. ఆయనను కలుస్తూ ఆరోగ్య సమస్యలపై వాకబు చేస్తున్నారు. ములాఖత్ అవుతూ మరో వైపు టీడీపీ నేతలతో పాటు ఆయన కుటుంబ సభ్యులు న్యాయపోరాటం చేస్తున్నారు. కానీ అదే కుటుంబానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ మాత్రం ఇప్పటి వరకూ చంద్రబాబు అరెస్ట్ పై పెదవి విప్పలేదు. మౌనంగానే ఉంటున్నారు. తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడినంటూ పలు మార్లు తనకు తానుగా ప్రకటించుకున్న జూనియర్ ఎన్టీఆర్ మాత్రం ఈసారి మాట్లాడకపోవడంపై పార్టీ వర్గాలే అసహనం వ్యక్తం చేస్తున్నాయి. టాలీవుడ్ నుంచి నిర్మాతలు అశ్వనీదత్, మురళీ మోహన్, దర్శకుడు రాఘవేంద్రరావు వంటి వారు చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ ప్రకటనలు చేశారు. అశ్వనీదత్ నేరుగా రాజమండ్రికి వెళ్లి భువనేశ్వరిని పరామర్శించి వచ్చారు. కానీ జూనియర్ నుంచి మాత్రం ఎలాంటి రెస్పాన్స్ రావడం లేదు. డెబ్బయి మూడేళ్ల చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని పార్టీలకతీతంగా అందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆ ఫ్యామిలీలో ఒక సభ్యుడైన జూనియర్ మాత్రం వీటికి దూరంగా ఉన్నారు. దీనికి కారణాలేంటన్న చర్చ ఏపీ రాజకీయాల్లో జరుగుతుంది. జూనియర్ ఎన్టీఆర్ కు రెండు తెలుగు రాష్ట్రాల్లో బలమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అది తాత నుంచి సంక్రమించిన అభిమానమే. టీడీపీ క్యాడర్ కూడా ఆయనను అభినందిస్తుంది. కానీ ఆయన మాత్రం చంద్రబాబు అరెస్ట్ విషయంలో కించిత్ కామెంట్ చేయకపోవడం వెనక ఏమై ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. అసెంబ్లీలో భువనేశ్వరిపై వైసీపీ నేతలు కామెంట్స్ చేశారంటూ చంద్రబాబు పార్టీ కార్యాలయంలో బోరున విలపించిన తర్వాత ఆయన స్పందించారు. కానీ ఇప్పుడు అరెస్ట్ అయితే మాత్రం మిన్నకుండి పోయారు. ఇతర రాష్ట్రాలకు చెందిన సినీ నటులు కూడా దీనిపై స్పందించినా జూనియర్ లో మాత్రం రెస్పాన్స్ లేదు. చంద్రబాబు తన తండ్రి హరికృష్ణను పక్కన పెట్టడమే ఇందుకు కారణమన్నది ఒకవైపు వినిపిస్తుంది. దీంతో పాటు ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటేనే మంచిదన్న కోణంలోనూ ఆయన సీబీఎన్ అరెస్ట్పై స్పందించడం లేదంటున్నారు. ఆయన స్పందించినా లేకపోయినా ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం ఫ్లెక్సీలు కడుతూ మావోడే కాబోయే సీఎం అంటున్నారు. చివరకు నందమూరి బాలకృష్ణకు కూడా జూనియర్ విషయంలో అసహనం వచ్చి ఐ డోన్ట్ కేర్ అనేశారు. దీంతో నందమూరి కుటుంబంలో భారీ చీలిక వచ్చిందన్న టాక్ పార్టీలో వినపడుతుంది. బాలయ్య తమకు ఎవరి మద్దతు అవసరం లేదని చెప్పి జూనియర్ ను మరింత దూరం చేశారంటున్నారు. మరి రానున్న రోజుల్లో ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# అంతుచిక్కని పొత్తులు...

గుంటూరు, అక్టోబరు 6, ఏపీలో నెలకొన్న రాజకీయ వాతావరణం ఎవరికి అంతు చిక్కడం లేదు. ఎన్నికల్లో ఎవరు ఎవరితో కలిసి పోటీ చేస్తారనే విషయంలో ఇంకా స్పష్టత రావడం లేదు. టీడీపీ-జనసేన కూటమిలో బీజేపీ ఉంటుందో లేదోననే విషయం ఇప్పట్లో తెలేలా లేదు.ఆంధ్రప్రదేశ్లో విపక్షాల మధ్య పొత్తుల చిక్కుముడి ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. టీడీపీతో కలిసి జనసేన వెళుతుందని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో జనసేనతో మైత్రి విషయంలో ఎలా ముందుకు సాగాలనే దానిపై ఏపీ బీజేపీ నాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది. జనసేన విషయంలో ఎలాంటి వైఖరి అవలంబించాలనే దానిపై పార్టీ అధిష్టానం నుంచి స్పష్టత తీసుకోవాలని బీజేపీ కోర్ కమిటీ నిర్ణయించింది.తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టు అనంతరం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రకటనల గురించి మంగళవారం జరిగిన బీజేపీ ఏపీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్లో జనసేన-బీజేపీ పొత్తుపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేశారు . సెప్టెంబర్ 14న ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ-జనసేన కలిసి ముందుకు వెళ్తాయని ప్రకటించారు. ఇప్పటికే బీజేపీ-జనసేన మధ్య పొత్తు ఉంది.. ఇప్పుడు టీడీపీ, జనసేనతో బీజేపీ కలిసి వస్తుందా? లేదా? అనే విషయాన్ని బీజేపీ వారే తేల్చుకోవాలని పవన్ పేర్కొన్నారు.. మరోవైపు బీజేపీ అధిష్టానమే పొత్తుల విషయం చూసుకుంటుందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పురంధేశ్వరి చెబుతున్నారు.బీజేపీతో పొత్తులో ఉంటూనే టీడీపీతో కలిసి పోటీ చేస్తామని పవన్ ఎలా ప్రకటన చేస్తారనే అంశంపై బీజేపీలో అసహనం వ్యక్తం అవుతోంది. పవన్ ఎవరితో పొత్తులో ఉన్నారనే అంశంపై క్లారిటీ బీజేపీ ఇచ్చే ప్రయత్నం చేసింది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత పరిణామాలపై కూడా కోర్ కమిటీలో చర్చ సాగింది. పవన్ కల్యాణ్ చేసే ప్రతి కామెంట్పై తాను స్పందించాల్సిన అవసరం లేదని పురందేశ్వరి చెప్పారు. పొత్తులపై పవన్ కల్యాణ్ ప్రకటన.. ఆయన అభిప్రాయాలను జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని, పొత్తులతో పాటు పవన్ కామెంట్ల విషయంలో జాతీయ పార్టీ సూచనల మేరకు వ్యవహరిస్తామని పేర్కొన్నారు.పవన్ కల్యాణ్తో బీజేపీ పొత్తు కొనసాగుతుందా..? లేదా..? అనే అంశం పైనా జాతీయ నాయకత్వమే సమాధానం చెప్పాలన్నారు పురంధేశ్వరి.. పొత్తులపై పవన్ తన అభిప్రాయాన్ని చెప్పారు.బీజేపీ అభిప్రాయాన్ని జాతీయ నాయకత్వమే చెబుతుందన్నారు.తమది ప్రాంతీయ పార్టీ కాదని, జాతీయ పార్టీ కాబట్టి అన్ని నిర్ణయాలు అధిష్టానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. మరోవైపు పవన్ విషయంలో పార్టీ స్పష్టమైన నిర్ణయాన్ని చెప్పాల్సిన అవసరం ఉందని కొందరు నేతలు అభిప్రాయపడ్డారు. అవసరమైతే దిల్లీకి వెళ్లి జాతీయ నేతలతో చర్చిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా చర్చించారు. ఎన్డీఏలోనే ఉన్నట్లు పవన్ చెబుతున్నందున సంయమనం పాటించాలని సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు

# లోకేష్ అరెస్ట్ విషయంలో వెనక్కి తగ్గారా

విజయవాడ, అక్టోబరు 6, చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత వైసీపీ నేతలు ఇక నెక్ట్స్ లోకేష్ అని చెప్పడం ప్రారంభించారు. సీఐడీ చీఫ్ సంజయ్ కూడా అదే చెప్పారు. ఆయన ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన లోకేష్ పేరు కూడా చెప్పేవారు. ఆయనపైనా రెండు, మూడు కేసులు ఉన్నాయని చెప్పేవారు. ఆ తర్వాత ఏ క్షణమైనా అరెస్టు అని ప్రచారం కూడా జరిగింది. వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా .. సీఐడీ కదలికల్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నట్లుగా ప్రకటనలు చేసింది. లోకేష్ సీఐడీ అధికారులకు అందుబాటులోకి రాలేదని.. విదేశాలకు వెళ్లాడనీ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణకు వస్తే ప్రభుత్వం తరపున ఎలాంటి వాదనలు వినిపించాలో కూడా ఏజీకి చెప్పలేదు. ఒక్క సారిగా పరిస్థితి ఎందుకు మారిపోయిందని టీడీపీ వర్గాలు కూడా ఆశ్చర్యపోతున్నాయి. తెలుగుదేశం పార్టీ ని రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి ఎన్నికలకు ముందు దెబ్బకొట్టడానికి చంద్రబాబుతో పాటు లోకేష్ ను అరెస్టు చేసి నాయకత్వం లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని టీడీపీ అనుమానించింది. అందుకే చంద్రబాబు తర్వాత లోకేష్ ను అరెస్టు చేస్తారని ప్రచారం చేశారు. నిజానికి లోకేష్ అరెస్టు అనే ప్రచారం జరిగే నాటికి .. లోకేష్పై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా లేదు. లోకేష్ ఢిల్లీలో న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతున్న సమయంలో ఏపీకి రావాలంటే భయపడుతున్నారని వైఎస్ఆర్సీపీ నేతలు విమర్శించారు. ఆ సమయంలో తనపై కేసులు ఉంటే అరెస్టు చేయడానికి సీఐడీ ఢిల్లీకి రాలేదా అని లోకేష్ ప్రశ్నించారు. అప్పటికీ ఆయనపై కేసులు లేవు.కానీ తర్వాత ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ఏ 14గా చేశారు. ఆ తర్వాతే సీన్ మారిపోయింది. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో మొదట వాట్సాప్ లో నోటీసులు పంపిన సీఐడీ పోలీసులు తర్వాత ఢిల్లీ వెళ్లి స్వయంగా ఇచ్చారు. తనను ఐఆర్ఆర్ కేసులో ఏ 14గా చేర్చారని తెలిసిన తర్వాత లోకేష్ హైకోర్టులో మందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అలాగే తనపై ఉన్నాయంటూ సీఐడీ అధికారులు ప్రచారం చేస్తున్న స్కిల్ కేసు, ఫైబర్ గ్రిడ్ కేసుల్లోనూ ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు అడ్వకేట్ జనరల్ ఒక్క సారిగా మాట మార్చేశారు. ఏ14టగా లోకేష్ ను చేర్చినా... దర్యాప్తు అధికారి ఎఫ్ఐఆర్లో సెక్షన్లు మార్చేశారని అందుకే 41ఏ నోటీసులు ఇస్తామని అరెస్టు ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. సెక్షన్లు ఎందుకు మార్చారో.. ఏమని మార్చారో స్పష్టత లేదు. ఇక స్కిల్ కేసులో అసలు లోకేష్ పేరు ఎఫ్ఐఆర్ లో ఉందో లేదో కూడా స్పష్టత లేదు. బుధవారం ఆ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు ఏజీ .. తనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేనందున వాయిదా వేయాలన్నారు. ఫైబర్ గ్రిడ్ కేసులో అసలు ఎఫ్ఐఆర్లో లోకేష్ పేరే లేదని హైకోర్టుకు చెప్పారు. ఇలా లోకేష్ విషయంలో ముందస్తు బెయిల్ పిటిషన్లపై వాదనలు వినిపించడంలో ప్రభుత్వం తేలిపోయింది. ప్రభుత్వం లోకేష్ అరెస్టు విషయంలో ఒక్క సారిగా ఎందుకు వెనక్కి తగ్గిందన్నదానిపై భిన్నమైన కథనాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ ఆధారాలు లేనివేనని.. తప్పుడు పద్దతుల్లో అన్వయించి సగం సమాచారం దాచి.. కేసుకు సంబంధం లేని అంశాలను చేర్చి ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. ఇవాళ కాకపోతే రేపైనా మొత్తం బయటపడుతుందని.. అప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తుందన్న ఉద్దేశంతో వెనక్కి తగ్గారని కొంత మంది భావిస్తున్నారు. అదే సమయంలో ప్రతిపక్ష నేతల్ని అరెస్టు చేయడం వల్ల ప్రజల్లో సానుభూతి పెరుగుతుందన్న అంచనాలు రావడం వల్ల కూడా రాజకీయ వ్యూహాన్ని మార్చారన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కారణం ఏదైనా ప్రతిపక్ష నేతల్ని అరెస్టు చేసే విషయంలో దూకుడు తగ్గిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# కర్నూలులో టమాటా 30 పైసలు

కర్నూలు, అక్టోబరు 6, ఒకొక్కసారి అతి వృష్టి.. మరొకసారి అనావృష్టితో పంటలు పండడంపై అనుమానమే.. ఇక పండిన పంట చేతికి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర రావాలి.. లేకుండా వ్యవసాయం దండగే అనుకుంటాడు రైతన్న.. ఒకొక్కసారి ఉల్లి, టమాటా, వంటి పంటలకు భారీ డిమాండ్ నెలకొని.. ఒక్కసారిగా కిలో వంద అన్నా దొరకని పరిస్థితి నెలకొంటుంది. అప్పుడు అన్నదాత పంట చేతికి రాదు.. తీరా పంట చేతికి అంది వచ్చిన తర్వాత కిలో వంద మాట దేవుడెరుగు.. కనీసం పంటకు పెట్టిన పెట్టుబడి.. మార్కెట్ కు తీసుకుని వెళ్లిన రవాణా ఖర్చులు వస్తే చాలు దేవుడా అంటూ రైతు కోరుకుంటాడు అని అంటే అతిశయోక్తి కాదు.. ఇటీవల దేశ వ్యాప్తంగా టమాటాకు భారీ డిమాండ్ నెలకొంది. అప్పుడు టమాటా రైతులు కొందరు కోటీశ్వరులు కూడా అయ్యారు కూడా. అయితే కేవలం కొన్ని రోజుల్లోనే టమాటా ధర భారీ పడిపోయింది. ఎంతగా అంటే.. కిలో టమాటా అమ్మితే రైతు కనీసం టీ కప్పు కూడా కొనుక్కోలేని స్టేజ్ కు చేరుకున్నది.ఏపీలో టమాటా ధర దారుణంగా పడిపోయింది. కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్లో కిలో టమోటా 30 పైసలు పలుకుతోంది. బహిరంగ మార్కెట్ లో కిలో రూ. 20 ఉన్నాయా.. మార్కెట్లో మాత్రం రోజు రోజుకు టమోటా ధర పతనం అవుతోంది.



అయితే వారం రోజుల క్రితం టమోటాల్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని మార్కెట్ యార్డ్ అధికారులు చెప్పారు. కానీ ఈ హామీ అమల్లోకి రాలేదని టమాటా రైతులు వాపోతున్నారు. పూర్తిస్థాయిలో పతనమైన టమోటా ధర తగ్గినా మార్కెట్ యార్డ్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ టమాటా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమను ప్రభుత్వం ఆదుకోవాలని.. టమాటా పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుప్పం నుంచే భువనేశ్వరి బస్సుయాత్ర



తిరుపతి, అక్టోబరు 6, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ కావడం, గత 25 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండటంతో నారా భువనేశ్వరి టీడీపీలో యాక్టివ్ అయ్యారు. చంద్రబాబు అరెస్ట్కు నిరసనగా ఆమె కూడా ఆందోళనలు చేపడుతున్నారు. అక్రమంగా రాజకీయ కక్ష సాధింపు కోసం బాబును అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ ర్యాలీలు, నిరాహార దీక్షలు చేస్తున్నారు. అయితే చంద్రబాబు అరెస్ట్కు సంబంధించి జగన్ సర్కార్ తీరును రాష్ట్ర ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడం, టీడీపీ శ్రేణులను యాక్టివ్ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా భువనేశ్వరి బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రకు మేలుకో తెలుగోడా పేరును ఇప్పటికే ఖరారు చేశారు.ప్పం నుంచి 'మేలుకో తెలుగోడా' బస్సు యాత్ర చేసే ఆలోచనలో నారా భువనేశ్వరి ఉన్నట్లు సమాచారం. బస్సుయాత్ర ప్రారంభించవచ్చన్న వార్తల నేపథ్యంలో.. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి పీఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో యాత్ర రూట్మ్యాప్ను బుధవారం పరిశీలించారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు టీడీపీ నేతలు. ఆ వివరాలను టీడీపీ అధిష్ఠానానికి పంపించారు. కుప్పం ఆర్టీసీ బస్టాండు కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగసభ నిర్వహించాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. అయితే, బస్సుయాత్ర తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.బస్సు యాత్ర ద్వారా వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భువనేశ్వరి పర్యటించనున్నారు. ఈ యాత్రకు రూట్మ్యాప్ ఖరారు చేసే పనిలో టీడీపీ ఉంది. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పం నుంచి బస్సు యాత్ర ప్రారంభించాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కుప్పంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా భువనేశ్వరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పీఎస్ మునిరత్నం చర్చించారు. భువనేశ్వరి పర్యటనకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు.యాత్ర ఎప్పటినుంచో స్టార్ట్ చేయాలనే దానిపై టీడీపీ ముఖ్యనేతలు సమాలోచనలలు చేస్తున్నారు. రెండు రోజుల్లో తేదీని ఖరారు చేయనున్నారు. ఈ వారంలోనే భువనేశ్వరి బస్సు యాత్ర ప్రారంభమయ్యే అవకాశముంది. భువనేశ్వరి బస్సు యాత్రను ఎప్పుడో ప్రారంభించాల్సి ఉంది. కానీ చంద్రబాబు క్వాష్ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండటంతో.. రిలీఫ్ వస్తుందని బావించారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలైతే భువనేశ్వరి బస్సు యాత్ర ఆపేయాల్సి ఉంటుంది. అయితే సుప్రీంకోర్టులో విచారణ 9వ తేదీకి వాయిదా పడటం, ఆ తర్వాత తీర్పు రావడానికి సమయం పట్టే అవకాశముండటంతో భువనేశ్వరి బస్సు యాత్ర త్వరలోనే మొదలుపెట్టనున్నారని సమాచారం.

## అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తా



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 06 విభారె న్యూస్ : అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామాలకు వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాత్రి పూట బస చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఆయన మండలంలోని ఓబులపల్లె గ్రామంలో బస చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి భూమా కిషోర్ రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మురికి కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై పారుతోందని, హౌసింగ్ బిల్లులు అయినా డబ్బులు పడడం లేదని భూమా దృష్టికి తెచ్చారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రైనేజీ సమస్య తోపాటు తన దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంతో భూమ కిషోర్ రెడ్డి గ్రామస్తులతో కలవడం వారి సమస్యలను తెలుసుకోవడం, వారితోపాటు నిద్రించడంతో ప్రజల దృష్టిని తన వైపుకు ఆకర్షించుకోగలిగారు. ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో పల్లెబాటతో ఆయన దూకుడు పెంచారు. రాత్రి బస కార్యక్రమంలో గ్రామ నాయకులు శివనాగిరెడ్డి, కాంతారెడ్డి ,మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే బీచ్ లో వాక్ ఫర్ స్పేస్

విశాఖపట్నం,అంతరిక్ష పరిశోధన రంగం లో యువత తమ సత్తా చాటాలని విశాఖ డీసీపీ-2 కె.ఆనంద రెడ్డి అన్నా రు. వరల్డ్ స్పేస్ వీక్ లో భాగంగా షార్- ఇస్రో, రఘు విద్యాసంస్థలు సంయుక్తం గా ఆర్కే బీచ్ కాళీమాత విగ్రహం వద్ద నిర్వహించిన వాక్ ఫర్ స్పేస్ వీక్ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి ఆనంద రెడ్డి మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధనలతో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలు స్తూ అద్భుత విజయాలను సాధిస్తోం దని అన్నారు. భవిష్యత్తులో దీనిని మరింత అభివృద్ధి చేసి, ముందుకు నడిపించే విధంగా యువతరం ఈ రంగంలో రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో అంతరిక్ష పరిశో ధనలపై అవగాహన పెంచే విధంగా ఇటువంటి ర్యాలీని నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో చంద్రయాన్ విజయం భారతీయుల్లో కొత్త శక్తిని, అంతరిక్ష పరిశోధనలపై యువతలో ఆసక్తిని కలిగించాయని అన్నారు.

# కాంగ్రెసుతోనే పేదలకు సంక్షేమ పథకాలు సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు**



పెద్దకడబూరు అక్టోబరు 06: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, మాట్లాడుతూ కాంగ్రెస్ ను బలోపేతోము చేసుకోవాలని ప్రతి కార్యకర్త నడుము బిగించి పనిచేయాలని ఈ దేశానికి ఈ రాష్ట్రానికి మరొకసారి ఆ పాలన చూడాలని కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరులోని ప్రెస్ క్లబ్ ఐఎన్ టీయుసీ జిల్లా కమిటీలో పెద్దకడబూరుకు నముచిత స్థానందక్కినందుకు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఇందులో కాంగ్రెస్ నేతలు జోసఫ్, ఆనందరాజు, నాగరాజు, హజీజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## ఆటోను దొంగలించు కెల్లిన దొంగలు

**కోసిగిలో రోజురోజుకు రెచ్చిపోతున్న దొంగలు**

**పోలీసుల చర్యలు శూన్యం**



కోసిగి, అక్టోబర్ 06 (విభారె న్యూస్) మండల కేంద్రమైన కోసిగిలో సంత మార్కెట్ లోని ఉరుకుంద లైన్లో గురువారం నాడు రాత్రి పార్క్ చేసిన జాజాజ్ ప్యాసింజర్ ఆటోను ఎవరో గుర్తు తెలియని దొంగలు అర్ధరాత్రి దొంగలించు కెళ్లినట్లు ఆటో యజమాని పిరమాల శివ శుక్రవారం నాడు కోసిగి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. ప్రతి రోజు కోసిగి నుండి ఉరుకుంద దేవస్థానంకు 50 ఆటోలు భక్తులను, ప్రజలను ఎక్కించుకొని తిరుగుతూ ఉంటాయి ఇందులో భాగంగా ఆటోయాజమాని ప్రతి రోజు మాదిరిగానే గురువారం నాడు కూడా పగలంతా ప్యాసింజర్లను ఎక్కించుకొని ఉరుకుంద ఈ రన్న దేవస్థానంనకు తిప్పాడు.సాయంత్రం ఎప్పటి మాదిరిగానే ఆటోను సంత మార్కెట్ లో పార్క్ చేసి లాక్ చేసుకొని ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. యధావిధిగా తిరిగి శుక్రవారం నాడు ఉదయం 5 గంటలకు వచ్చి ఆటోను లైన్ లో పెట్టాలని చూస్తే కనిపించలేదు.దీంతో అనుమానంతో పలు చోట్లు వెతికి పలువురికి ఫోన్ చేసినా ప్రయోజనం కనిపించకుండా పోవడంతో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.కాగా కోసిగిలో దొంగలు రోజు,రోజు కి రెచ్చిపోతున్నారు.గత కొంతకాలంగా వరుస దొంగతనాలు ఆగడం లేదు గత సంవత్సరం కాలంగా వరుస దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. మునుపెన్నడూ లేని విదంగా దొంగలు పార్క్ చేసి ఉంచిన జజాజ్ ప్యాసింజర్ ఆటోను దొంగలించు కెళ్లడం ఆటో డ్రైవర్లను ఆందోళన కలిగిస్తుంది.ఇప్పటివరకు కోసిగిలో చాలా బైక్ దొంగతనాలు జరిగాయి. ఫోర్ వీలర్ కానీ త్రీ వీలర్ కానీ ఎప్పుడూ దొంగతనం జరుగలేదు. ఆటో డ్రైవర్లు వాళ్ల ఇండ్ల దగ్గర స్థలాలు లేకపోవడంతో ఏ లైన్ ఆటోలు ఆ లైన్లో నే పార్క్ చేసి లాక్ చేసి రాత్రి పూట ఉంచుతారు ప్రస్తుతం జరిగిన సంఘటనతో అటో డ్రైవర్లలో కలవరం మొదలైయ్యింది.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కోసిగి విద్యార్థి ఎంపిక

కోసిగి,అక్టోబర్ 06 (విభారె న్యూస్)మండల కేంద్రమైన కోసిగిలోని జిల్లా పరిషత్ బాయ్స్ కోసిగి హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న నవీన్ కుమార్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎమ్ ఖలీల్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన కర్నూల్ లో జరిగిన సెలక్షన్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. . నవీన్ కుమార్ ఈ ఏడో తేదీ నుంచి కడప జిల్లా మైదుకూరునందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నవీన్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ ,వి ఈటి శ్రీరాములు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందము అభినందించడం జరిగింది.



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం





గోనిగండ్ల:- విభారె న్యూస్ అక్టోబర్ 06 తేదీన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం కైరవాడి సచివాలయం 11390583 గ్రామం పరిధిలోని గ్రామంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి హజరైన మన ఓఖీనీ ,ఓజూటనీ ,ఏఇబ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి , ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బున్న వాళ్లకి పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవాళ్లు కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి కుటుంబ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు అధికారులు డాక్టర్లు ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చుకుంటూ వాళ్ళ ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని పరిష్కారం దిశగా నడుస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని ఆయన అన్నారు. ప్రతి పథకం ప్రజల సంక్షేమం కొరకే చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓశ్రీనీ యాసీన్ భాష, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారధులు, గ్రామ సర్పంచ్,గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 8వ తేదిల్లోగా ఈకేవైసీ చేయించుకోండి

- నియోజకవర్గంలో దాదాపు 1.60 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసిన 59 వేల మంది రైతులు.
- సాగులో ఉన్న ప్రతి ఎకరాకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి.
- ఈకేవైసీ చేయించుకోని రైతులు ఆర్బీకే, వలంటీర్ల వద్ద నమోదు చేసుకోండి.
- రైతులకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచన.



మంత్రాలయం , అక్టోబర్,6,( విభారే న్యూస్):మంత్రాలయం నియోజకవర్గంలో పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకుని ఈకేవైసీ చేయించుకోలేని రైతులు 8వ తేదిల్లోగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మీడియా ద్వారా రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... - మంత్రాలయం మండలం లో 12,944 మంది రైతులు 30,981 ఎకరాల్లో పంట సాగు చేస్తుండగా 23,641 ఎకరాలకు 9539 మంది మాత్రమే ఈకేవైసీ చేయించగా 7340 ఎకరాలకు సంబంధించిన 2239 మంది రైతులు పెండింగ్ లో ఉన్నారు.- కోసిగి మండలం లో 13 వేల మంది రైతులు 32026 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇందులో 10,200 మంది రైతులు 23826 ఎకరాల కు ఈకేవైసీ నమోదు కాగా 8190 ఎకరాలకు గాను 2800 మంది రైతుల ఈకేవైసీ పెండింగ్ లో ఉంది.- పెద్దకడబూరు మండలం లో 13 వేల మంది రైతులు 32852 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇందులో 10874 మంది 27373 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవడం జరిగింది. 2126 రైతులకు 6479 ఎకరాలకు ఈకేవైసీ పెండింగ్ లో ఉంది.- కౌతాళం మండలం లో 20 వేల మంది రైతులు 65471 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. 15,254 మంది రైతులు 46088 ఎకరాలకు ఈకేవైసీ నమోదు కాగా 4746 మంది రైతులు 19383 మంది రైతుల ఈకేవైసీ పెండింగ్ లో ఉంది.పైన తెలిపిన వివరాల ప్రకారం ఈకేవైసీ పెండింగ్ లో ఉన్న రైతులు ఆర్బీకే కేంద్రాల వద్ద లేదా మీ వలంటీర్ల వద్ద ఈ పంటలకు సంబంధించిన ఈకేవైసీ నమోదు చేసుకోవాలని లేకపోతే పంట నష్ట పరిహారం జమ కాదని తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో లేని రైతులు ఓటీపీ ఆధారంగా కూడా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. రైతులు సాగు చేసిన పంటల్లో ప్రతి ఎకరాకు క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు, ఏఈవో లు, వలంటీర్లు మీ మీ ప్రాంతాల్లో ఈకేవైసీ పెండింగ్ లో ఉన్న రైతులతో ఈకేవైసీ చేయించాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కోరారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం గా వ్యవహారించకుండా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు

# మంత్రులు ప్రజలకు సేవ చేయడానికే డ్యాన్సులు, బూతులు మాట్లాడేందుకు కాదు

**-మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి**

**-చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వీరశైవ లింగాయితి, రెడ్డి కులస్తులు**





మంత్రాలయం, అక్టోబర్,6,( విభారే న్యూస్);రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లో పనిచేస్తున్న మంత్రులు మీరు ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి అంతేగాని ప్రతిపక్ష నాయకులను బూతులు తిట్టడానికి, డ్యాన్సులు వేయడానికి కాదు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి రెడ్డి అన్నారు వారు మంత్రాలయంలో చంద్రబాబు కు మద్దతుగా మేము సైతం అంటు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో 27వ రోజు చంద్రబాబు కు మద్దతుగా వీరశైవ లింగాయితి, రెడ్డి కులస్తులు రిలే నిరాహారదీక్షలో కూర్చున్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు కోర్టుకు ఆధారాలు చూపించకుండా జగన్ ప్రభుత్వం తుగ్లక్ పాలన నడుపుతుందని ప్రపంచం మొత్తం చంద్రబాబు కు మద్దతుగా ఉంది అని చంద్రబాబు సింహంగా బయటకు వస్తాడని రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పాలకుర్తి తిక్క రెడ్డి అన్నారు ఈ దీక్ష కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడిగప్ప గౌడ్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప దేని, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, వీరేష్ గౌడ్, కృష్ణారెడ్డి, శివప్ప గౌడ్, వీరితోపాటు అన్ని గ్రామాలు వీరశైవి లింగాయితి, రెడ్డి కులస్తులు రిలే నిరాహారదీక్షలో కూర్చున్నారు వీరికి సంఘీభావం తెలియజేసిన వారు మంత్రాలయం మండలం కన్వీనర్ పన్నాగ వెంకటేశప్ప స్వామి, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, చావిడి వెంకటేష్, చిన్న బొంపల్లి నరసింహులు, విజయరామిరెడ్డి, పవన్ కుమార్, పంపా పతి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, యోబు, బొగ్గుల నరసన్న, నాడిగేని వీరారెడ్డి, జనార్ధన్, రామకృష్ణ, పవన్ కుమార్ రెడ్డి, అబ్దుల్ సాబ్, గుండేష్, రంగారెడ్డి, గోపాల్ ,హుసేని, నర్సిరెడ్డి, మేకల నరసింహులు, నక్కి వెంకటేష్, ఐ టిడిపి బృందం సాల్మన్ రాజ్, మంజునాథ్ దేని, నిలకంఠ, చిదానంద, కృష్ణ, హనుమంతు, పెద్ద బొంపల్లి హనుమంతు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కల్లుకుంటలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం




పెద్దకడబూరు అక్టోబరు 06 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంటలో గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఎర్పాటు చేశారు ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల దగ్గరకు పాలన అంటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్న ప్రజలు మీ ఆరోగ్య సురక్ష ఉండాలని కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదవాడి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ అధికారులు నాయుకులు అశా వర్కర్లు వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శనగ విత్తనాలు కావలసిన వారు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించండి



పెద్దకడుబూరు అక్టోబరు 06 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండల వ్యవసాయ అధికారి యం. వరప్రసాద్ తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలానికి 30 క్వింటాళ్ళ జె జి 11 శనగ విత్తనం మంజూరయ్యిందని ఒక క్వింటా పూర్తి ధర రూపాయలు 8100 కాగా 40% సబ్సిడీ ధర రూపాయలు 3240 మినహాయించి రూపాయలు 4860 రైతు కట్టవలసిన ఉంటుందని తెలిపారు.శనగ విత్తనాలు కావలసిన వారు రైతుభరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అలాగే ఈ పంట నమోదు మరియు ఈ -కే.వై.సి నమోదు చెయ్యటానికి ఈనెల 9 వరకు సమయం ఉందని, రైతులు పంటనమోదులో వారి పేర్లు సరిచూసుకోవాలని కోరారు.అలాగే అర్హత కలిగిన కౌలు రైతులు రుణాలకొరకు చిన్నతుంబలం లేదా పెద్దకడుబురు సొసైటీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు

# మిరియాలు ఒక మంచి దివ్యౌషధం



మాట్లాడుతున్న డా. సల్లా పద్మావతి హోమియో వైద్యురాలు

ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 06 విభారె న్యూస్:- సన్నగా ఉండేవాళ్ళు లావుగా అవడానికి ఇది దివ్యౌషధం. ప్రతిరోజు ఒక్కొక్క తమలపాకు నందు పది మిరియపు గింజలు చొప్పున చుట్టబెట్టి రెండు నెలలు సేవించి చల్లటి నీరు వెనువెంటనే త్రాగిన కృశించిన శరీరము గలవారు బరువు పెరిగి లావుగా అవుతారు. మిరియాల చూర్ణము అరచెంచా,బెల్లము, పెరుగు కలిపి సేవిస్తే చాలాకాలంగా వుండే జలుబు శమిస్తుంది. ఈ పొడిని కలకండ పొడితో సమానంగా కలిపి సేవిస్తేఅన్నిరకాలదగ్గులు నిర్మూలించబడతాయి.మిరియాల చూర్ణం (1-2 గ్రా.) ఒక గ్లాసు మజ్జిగతో సేవిస్తే దీర్ఘకాల ప్రవాహాళా శమిస్తుంది. డా. సల్లా పద్మావతి హోమియో వైద్యురాలు

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే,

ఎమ్మిగనూరు అక్టోబర్ 06 విభారె న్యూస్.శుక్రవారం మండలంలోని కోటేకల్ గ్రామం పరిధిలోని "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బున్న వాళ్లకి పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవాళ్లు కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి కుటుంబ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు అధికారులు డాక్టర్లు ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చుకుంటూ వాళ్ళ ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని పరిష్కారం దిశగా నడుస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని ఆయన అన్నారు.ప్రతి పథకం ప్రజల సంక్షేమం కొరకే చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు,సర్పంచ్ ఎంపీడీఓ,పంచాయతి సెక్రటరి, డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కర్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190